సూర్య
నేటి దినపత్రిక
18వ సంవత్సరం
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,18 అక్టోబర్ 2024 8 పేజీలు

# ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహించిన ఎమ్మెల్యే రోషన్



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** ప్రాణం చాలా విలువైనదని, చింతలపూడి ప్రదాన రహదారిపై వాహనదారులకు హెల్మెట్ వాడకంపై ఎమ్మెల్యే సొంగ రోషన్‌కుమార్ అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో చాలా మంది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతున్నారని, హెల్మెట్ ధరించి వాహనాలు నడపటం వలన ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు.అయన వాహనదారులకు హెల్మెట్‌వాడకం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## నాలుగు నెలల్లో

# ఎన్నో అభివృద్ది పనులు

- రూ 99.40 కోట్లతో 3 రహదారుల నిర్మాణం - డబల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్ర అభివృద్ది : కేంద్ర సహాయ మంత్రి వర్మ





**భీమవరం,మేజర్‌న్యూస్:** గడిచిన నాలుగు నెలల్లో ఎన్నో అభివృద్ది పనులు చేపట్టామని, అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నామని ఉక్కు భారీ పరిశ్రమ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. భీమవరం బిజెపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరసాపురం పార్లమెంట్ పరిధిలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న రహదారుల నిర్మాణానికి కేవలం 4నెలల్లో కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేసిందని అన్నారు. రూ.43 కోట్లతో భీమవరం - దొంగసింది రహదారి (11.4కిలోమీటర్లు),గుట్లపాడురేవు- బర్రెవానిపేట రహదారి (4.130 కిలోమీటర్లు), రూ 31.40 కోట్లతో భీమవరం- పిప్పర రహదారి(5కిలోమీటర్లు),భీమవరంబైపాస్ (2,643 కిలోమీటర్లు), రూ.25కోట్లతో భీమవరం- పిప్పర రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ వల్ల రాష్ట్ర ప్రజలకి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, భీమవరం నుంచి లోసరి, భీమవరం నుంచి పిప్పర వరకు నాలుగు లైన్లతో నేషనల్ హైవేను కలపడంతో భీమవరం నుంచి విజయవాడకు, భీమవరం నుంచి మచిలీపట్నం వరకు ప్రయాణం చాలా త్వరగా వెళ్ళవచ్చునని తెలిపారు. రోడ్డు నిమిత్తం రూ 100 కోట్ల కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని, కేంద్రమంత్రి నితిన్ గట్కారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి పనులు ఎన్నడూ జరగలేదని, ఈ డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధిచెందుతుందనిఅన్నారు.

ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ రోడ్ల నిమిత్తం రూ 100 కోట్లు మంజూరు చేయించిన కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస్ వర్మకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.



# దేశానికి,రాష్ట్రానికి పట్టుకొమ్మలు పల్లె సీమలు

- మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు

**యలమంచిలి,మేజర్‌న్యూస్** : ఆర్యపేట గ్రామంలో రూ 10 లక్షల వ్యయంతో సిసి రోడ్లుకు శంకుస్థాపన, మేడపాడు గ్రామంలో డాక్టరు బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి డా.నిమ్మల రామానాయుడు అంజలి ఘటించారు. రూ.20లక్షల వ్యయంతో రెండు చోట్లసిసిరోడ్లుకుభూమి పూజలు,శిలాఫలకాలను మంత్రి ఆవిష్కరించారు.ఈసందర్భంగా మంత్రిరామానాయుడు మాట్లాడుతూ పూజ్య బాపూజీ కలలు సాకారం – ఎన్డీఏ ప్రభుత్వంలోనే సాధ్యం అని ప్రజలు నమ్మి భారీ మెజార్టీతో మంచి ప్రజాతీర్పు ఇచ్చారని మంత్రి అన్నారు.రూ14లక్షల కోట్లు లోటు ఉన్నను సంక్షేమం అభివృద్ధికి నిధులు కొరత లేదని, దశలవారిగా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి తీరుతామని అన్నారు.ప్రజలు మనోభావాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం సమర్థ వంతంగా పనిచేస్తుందని మంత్రి అన్నారు ప్రమాణస్వీకారం అయిన వెంటనే మూడువేల రూపాయలు పెన్షన్‌ను ఒకేసారి నాలుగువేల రూపాయలకు పెంచడమే కాక 3నెలల బకాయిలను కలిపిమొత్తం ప్రతిగడపకు

- తరువాయి 2లో..

# బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

- టోల్ ఫ్రీ నెం.1098ను మరింత విస్తృత పరచాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్:** బాల్యవివాహాల వల్ల కలిగే అనర్ధాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.స్థానిక కలెక్ట రేట్ గౌతమీ సమావేశ మందిరంలో గురువారం మిషన్ వాత్సల్య రెండవ త్రైమాసిక సమావేశం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విఅధ్యక్షతనజరిగింది.సమావేశంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ బాల్య వివాహాల పై సమాచారం అందించేందుకు జిల్లా అంతటా కూడా 1098 టోల్ ఫ్రీ నెంబరును మరింత విస్తృత పరచాలన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్క పౌరుడు చైతన్యవంతులు కావాలని దానికను గుణంగా ప్రతిపబ్లిక్ ప్రదేశాల్లోకూడా1098 నెంబర్ను ప్రదర్శించేలాచర్యలుతీసుకోవాలన్నారు.అత్యాచారా లకు గురి అయిన బాలికలు ఎవరైతే ఉన్నారో వారందరికీ కూడా ఆర్థిక సహాయం అందించే బాధితుల పరిహారం ద్వారా ఫైనాన్షియల్ సపోర్ట్‌ని అందిస్తూ వారికి ఆ ట్రామా నుంచి బయటపడటానికి

- తరువాయి 2లో..

## సదరన్ క్యాంపులు

# సద్వినియోగం చేసుకోవాలి

- దివ్యాంగులకు
జిల్లా కలెక్టర్ నాగరాణి సూచన



**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల నందుఏర్పాటుచేసినసదరన్ క్యాంపులను దివ్యాంగులు సద్విని చేసుకుని సదరన్ ధ్రువపత్రాన్ని పొందాలని జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. దివ్యాంగులకు ఇబ్బందిలేనివిధంగా క్యాంపులలో సౌకర్యాలను కల్పించాలని,అత్యంత పారదర్శకంగా క్యాంపులు నిర్వహణ ఉండాలని కలెక్టర్ సూచించారు. తణుకు జిల్లా ఆస్పత్రి నందు ఎముకలు, కండరాలువైకల్యం,కంటి వైకల్యం, మూగ, చెముడు వైకల్యం, మానసిక వికలాంగత్వ పరీక్షలకు మంగళ,శుక్రవారాల్లో క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఎముకలు, కండరాలవైకల్యం,కంటివైకల్యం పరీక్షలకు మంగళ, శుక్రవారాల్లో క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. భీమవరం ఏరియా హాస్పిటల్ నందు ఎముకలు, కండరాల వైకల్యం పరీక్షలకు సోమవారం క్యాంపు నిర్వహించడం జరుగు తుంది.నరసాపురం

- తరువాయి 2లో..

# పంచ కావ్యాలలో ఒకటిగా భాసిల్లుతున్న ఆముక్త మాల్యద





పాలకొల్లు,మేజర్‌న్యూస్:స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ వద్దశ్రీ కృష్ణదేవరాయలు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యర్రంశెట్టి వెంకటరత్నం ఆధ్వర్యంలో 495 వర్ధంతిని పూలమాలలు వేసి అంజలి ఘటించి ఘనంగా నిర్వహించారు, అలాగే వేడంగి గ్రామాలలో ఈ సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో తొలుత హరివిల్లు వ్యవస్థాపక అధ్యక్షులు, వంగా నరసింహారావు, కాపు సంగ్ నాయకులు ముచ్చర్ల శ్రీరామ్ ముఖ్యఅతిథిలుగా ,బి జె పి అధ్యక్షులు జక్కంపూడి కుమార్, నటీనట సంక్షేమ సంఘం అధ్యక్షులు గుడాల హరిబాబు,ముచ్చర్ల సంజయ్, మద్దాల వాసు, గుత్తుల సత్యనారాయణ మూర్తి,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు వెంకటపతి వర్మ జక్కంపూడి మదన్ పాల్గొన్నారు. రాయల గొప్పతనాన్ని ,కన్నడిగుడు అయిన రాయలు తెలుగులో..రచించిన ఆముక్త మాల్యద గ్రంథం పంచ కావ్యాలలో ఒకటిగా భాసిల్లుతుందని,సమాజ సేవకుడు మల్లుల సురేష్ అన్నారు. విశ్వమానవేదిక ఉచిత నిత్య అన్నదానంలో నిరుపేదలకు అన్న వితరణ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండేల రజనీ, ఇనుకొండ శేషాద్రి, రాయి సూరిబాబు, బోనం చినబాబు, చెవ్వకుల నరేష్,యర్రం శెట్టి రతన్ జీ, గుండుమోగుల వీరాస్వామి, కానూరి ప్రభాకర్ జి బాబు, గాది వెంకన్న విస్సా సుబ్బారావు, సంగినీడి వెంకట రంగా రావు,యాదంరెడ్డి అప్పారావు,చెరుకూరి శ్రీనివాస,జొన్నల రామారావు, సిద్దిరెడ్డి వెంకట రత్నం, మండేల పెద సత్యనారాయణ,గంటా నాగరాజు,చేగొండి బాబి, బోడపాటి రాజశేఖర్,ఈటి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి,రాష్ట్రానికి పట్టుకొమ్మలు పల్లె సీమలు

మొదటిపేజి తరువాయి

వెళ్ళి అందించామన్నారు.నిరు పేదల ఆకలిని తీర్చేందుకు రాష్ట్రంలో 200 దాకా అన్న క్యాంటీన్లు ప్రారంభించాం అన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాసు సిలెండర్ల మహిళలకు అందజేస్తున్నామన్నారు. రానున్న ఐదేళ్లలో యువతీ యువకులకు 20లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రినిమ్మలరామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో డిఇలు పి.శ్రీనివాసరావు, కలవకొలను దుర్గా రామస్వామి,సి.హెచ్. వెంకట నారాయణ, రామాయణం త్రిమూర్తులు,జి.వెంకట రత్నం, తహశీల్దారు జి.పవన్,యంపిడివోయన్.ప్రేమాన్విత,ఏఈలు వై.వి.ఆర్. నాగేశ్వర రావు, యం.సురేష్ బాబు,వివిధ శాఖలు అధికారులు, గ్రామ సర్పంచులు మేడిది విజయ జ్ఞానమణి, గంటా శాంత కుమారి,యంపిటిసి సభ్యులు దేగల సూర్య ప్రభ,మానుకొండ సోమరాజు,నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బొప్పన హరి కిషోర్,ఆరిమిల్లి రామ శ్రీనివాసు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలి

మొదటిపేజి తరువాయి

కావలసిన కౌన్సిలింగ్ నిర్వహించి వారు తెలుసో తెలియకో చేసిన గురికాబడిన ఆ సంఘటన నుండి బయటపడి మంచి భవిష్యత్తును నిర్మించుకునే విధంగా చుడాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొన్ని హాస్టల్స్ ను తనిఖీ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్స్ లోనూ మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా ఉండాలని సూచించడం జరిగింది. మిషన్ వాత్సల్య పథకం ద్వారా అందిస్తున్న స్పాన్సర్షిప్ ద్వారా నిరాదరణ కు గురి అయిన పిల్లలకి నెలకి 4వేల రూపాయల అందించే పథకానికి లబ్ధిదారులు ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే గనుక వారిని కూడా ఈ పథకానికి అర్హులుగా ఆదేశించారు. సమావేశంలో మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ సాధికారత అధికారి కె.ఎల్.వి. పద్మావతి,ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఎల్ డిఎం డి.నీలాద్రి,డిఈఓ ఎస్. అబ్రహం, డిఎమ్ హెచ్ఓ డాక్టర్ ఎస్.శర్మిష్ట, సోషల్ వెల్ఫేర్ జెడి వి.జయప్రకాష్, జిల్లా ప్రోహిబిషన్ ఆఫీసరు దుర్గాప్రసాద్ ,సిపివో బి.శ్రీదేవి, డివస్ డివో శ్రీనివాసరావు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి బి. రామ్ కుమార్, జువెనైల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిడబ్ల్యుసి సభ్యులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సదరన్ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజి తరువాయి

ఏరియా ఆసుపత్రిలో ఎముకలు, కండరాల వికలాంగత్వం పరీక్షలకు బుధవారం క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. పాలకొల్లు ఏరియా ఆసుపత్రిలో ఎముకలు,కండరాల వికలాంగత్వం పరీక్షలకు బుధవారం క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఆకివీడు సిహెచ్సిలో ఎముకలు, కండరాలు వికలాంగత్వ పరీక్షలకు బుధవారం క్యాంపు నిర్వహించడం జరుగుతుంది.

ఆచంట సిహెచ్సిలో ఎముకలు, కండరాలు వికలాంగత్వ పరీక్షలకు బుధవారం క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. దివ్యాంగులు సదరన్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## రోడ్ ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రోడ్డు ప్రయాణంలో గాయపడిన టిడిపి కార్యకర్త ను రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి గురు వారం పరామర్శించారు. దేవీ పట్నం మండలం వి.రామన్న పాలెం పంచాయతీ వెలగపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కొండ్ల చిన్న కొండారెడ్డి ఇటీవల రోడ్డు ప్రయా ణంలో జారి పడిపోవడంతో తలకు బలమైన గాయం తగిలింది. ఇంటి వద్ద ఉన్న బాధిత గిరిజనుడు కొండారెడ్డిని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరామర్శించడం జరిగింది. ఆ తర్వాత అదే గ్రామంలో వెలగపల్లి నుంచి లక్ష్మీపురం వెళ్లే దారిలో ఉన్న గుంపెనపల్లి వాగును ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి పరిశీలించడం జరిగింది. వాగుపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గిరిజనులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. వంతెన లేకపోవడం భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. రోప్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా దీనిపై ఎమ్మెల్యే మిరియాల శిరీష సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమ ంలో దేవీపట్నం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్‌నాయకులు కోసు లచ్చన్న దొర, టిడిపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఏలేటి కృష్ణమోహన్, ధర్మరాజు పాల్గొన్నారు.

## బాణసంచా అక్రమంగా నిల్వ చేస్తే కఠిన చర్యలు

– పిఠాపురం పట్టణ ఎస్సై వి.మణికుమార్

పిఠాపురం, మేజర్ న్యూస్ : ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా బాణసంచా నిలువ చేసినా, తయారు చేసినా, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిం చినా...చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పిఠాపురం పట్టణ ఎస్ఐ వి.మణికుమార్ హెచ్చరిం చారు. మీడియా ప్రతినిధులతో ఆయ న మాట్లాడుతూ... రానున్న దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా తయారు చేసేవారు కచ్చితంగా లైసెన్స్ కలిగిఉండాలని,తయారుచేసిన బాణసంచా నిల్వచేసేటప్పుడు తగినజాగ్రత్తలు తీసుకోవాల ని, నివాసగృహాలమధ్య,రద్దీప్రాంతాల్లో..తగిన అనుమతులు పొందిన బాణసంచావిక్రయదారులుమాత్రమే తగుజాగ్రత్తల తో బాణసంచాను విక్రయిం చాలని,అనుమతిలేని వారుబాణాసంచా విక్రయించ రాదన్నారు. పిఠాపురం పట్టణ పరిధిలో గల బంగారమ్మ రావిచెట్టు సెంటర్, చిట్టోడి తోట ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన బాణ సంచాను స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు.నివాసగృహాలఎక్కడైనాఅక్రమంగా బాణ సంచాను నిలువ చేసినా, తయారు చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## గోపురంపై పిచ్చి మొక్కలు



పాలకొల్లు,మేజర్‌న్యూస్ :శ్రీక్షీరా రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో గాలిగోపురంపై రావి చెట్లు, అనేక రకాలైన పిచ్చి మొక్కలు ఏపుగా ఎదుగుతున్నాయి, గాలిగోపురంపై ఉన్న విగ్రహాల పెచ్చులు రాలుతు న్నాయి, వీటిని తొల గింజచకపోతే బీటలు వారే ప్రమాదం ఉందని కొందరు భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, దేవస్థాన అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు,

## యాత్రికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

– కార్తీక మాసంలో బీచ్‌కు వచ్చే వారికి సౌకర్యాలు : ఆర్డీవో





నర్సాపురం,మేజర్‌న్యూస్ : వచ్చేనెల రెండు నుండి ప్రారంభం కానున్న కార్తీకమాసం సందర్భంగా పేరుపాలెం బీచ్‌కి వచ్చే యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో దాసరాజు అధికారుల నాదేశించారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలోవివిధశాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తూర్పు పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు బీచ్కు వస్తారని ఆయన అన్నారు. సముద్రంలో లోనికి వెళ్లకుండా ఏర్పాటు చేయాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులు కార్తీక మాసం ముగిసే వరకు దగ్గర ఉండి ఏర్పాట్లు చూడాలన్నారు. బీచ్‌లో తీసుకునేచర్యల గురించి వివిధ శాఖల అధికారుల ప్రణాళికను ఆర్డిఓకు వివరించారు.

## బాలికల హాస్టల్ తనిఖీ చేసిన జెసి



కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్: కొయ్యలగూడెంలోని పోస్ట్ మెట్రిక్ బాలికల హాస్టల్‌ను గురువారం సాయంత్రం జిల్లా జాయింట్ కలెక్టర్,ఐటిడిఎ పిఓ పి.ధాత్రి రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్‌లో బాలికల వసతి,ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు. వీరివెంటఎపిఓ పివిఎస్ నాయుడు,తహసీల్దార్ తదితరులు ఉన్నారు.

# కొత్త యాజమాన్యాలు - పాత మద్యం,పాత ధరలు

**- మందుబాబుల ఆవేదన ఆందోళన**



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు జరిపిన మద్యం విధానాన్ని పూర్తిగా మార్పు చేసి బ్రాండెడ్ మద్యాన్ని, తక్కువ ధరలకు అందిస్తామని కూటమి ప్రభుత్వం చెబుతోంది. దీనిలో భాగంగా పాత విధానాన్ని పూర్తిగా మార్చివేసి మద్యం షాపులకు టెండర్లను పిలిచారు. లాటరీ విధానం ద్వారా షాపులు కేటాయించారు. కొత్తగా పాడుతున్న యాజమాన్యాలకు షాపులనుఅప్పగించారు.కానీ గత ప్రభుత్వంలో అమ్మిన నాణ్యతలేని మద్యాన్ని నేటికీ షాపులలో అమ్ముతున్నారు. ధరలలో కూడా ఎటువంటి మార్పు రాలేదు. పాత మద్యాన్ని పాతధరలకే అమ్ముతూ ఉండటంతో మద్యం ప్రియులు ఆందోళన చెందుతున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే పాత సరుకు అయ్యేంతవరకు కొత్త సరుకు అమ్మేది లేదని నిర్వాహకులు చెబుతున్నట్లు మద్యం ప్రియులు వాపోతున్నారు. నర్సాపురం, మొగల్తూరు, నరసాపురం పట్టణాల్లో 19 షాపులు కేటాయించారు. లాటరీలో దక్కించుకున్న వారు వారి సిబ్బందితో అమ్మకాలు చేస్తున్నారు.ప్రభుత్వం నిన్నటి వరకు చెప్పినట్లు బ్రాండెడ్ మద్యం ఎక్కడ అమ్మటం లేదు. ప్రభుత్వం చెప్పింది ఒకటి, అమలు జరిగేది మరొకటి కావటంతో మద్యం ప్రియులు నిరాశ చెందుతున్నారు. గతంలో మాదిరిగానే జే బ్రాండ్ సరుకు అదే రేట్లుకు అమ్ముతున్నారు. వైన్ షాపుకు,బార్‌కు 70నుండి 80 రూపాయలు వ్యత్యాసం కనిపిస్తుంది. నేటికీ ఇలా కొనసాగుతూ ఉంటే మద్యం విధానంలో మార్పు ఏమి కనిపిస్తుందని ప్రశ్నిస్తున్నారు. కొత్త పాటదారులకు షాపులు కేటాయించి మూడు రోజులైనప్పటికీ పాతవిధానమే కొనసాగటం మద్యం ప్రియులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇప్పటికైనాజిల్లా ఉన్నతాధికారులు,ఎక్సైజ్ అధికారులు మద్యం ధరలపై నిఘా పెట్టాల్సిన అవసరం ఉన్నది.

# రీ సర్వే కోసం గ్రామ సభలు

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమాల్లో భాగంగా సదరు రీసర్వే పూర్తి అయిన గ్రామాలలో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించు విషయమై ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తాసిల్దార్ జెవి సుబ్బారావు తెలిపారు.సదరు గ్రామసభలో ఈ క్రింది విషయములపై దరఖాస్తులు స్వీకరించబడునని గ్రామల ప్రజలు సహకరించగలరు.

భూ విస్తరణ తేడాలు, జాయింట్ భూములు విభజన, వారసత్వ పేర్లు నమోదు,ఇతర సమస్యలు, ఈ సర్వే జరిగిన గ్రామాలలో రైతులకు ఇచ్చిన రికార్డులలో మార్పులు కొరకు,గ్రామాలకు సంబంధించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా తాసిల్దార్ సుబ్బారావు తెలిపారు.

## జానపద నృత్యంలో 3వ స్థానం పొందిన డిగ్రీ విద్యార్థులు




**కైకలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక వైవిఎంఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఏలూరు యువజన సర్వీసుల శాఖ (సెట్‌వెల్) పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయి యువజనోత్సవాల్లో జానపద నృత్యాలు ప్రదర్శించారని కళాశాల కల్చరల్ కోఆర్డినేటర్ డాక్టర్ హరిప్రసాద్ తెలియజేశారు. జిల్లాలోని వివిధ కళాశాలల నుంచి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు జానపద నృత్యంలో మూడవ స్థానం వచ్చినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు డాక్టర్ కే.సుజాత విద్యార్థులను అభినందించారు. అంతేకాకుండా కళాశాల కల్చరల్ కమిటీ మెంబర్స్ ఏకొమ్మల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ నాగరాజు,ఎం.విజయ్ కుమార్ విద్యార్థులను అభినందించారు.

## రేషన్ షాప్‌పై ఆకస్మిక తనిఖీలు,డీలర్ పై కేసు నమోదు



**పోలవరం,మేజర్‌న్యూస్:** పోలవరం మండలం ప్రగడపల్లి పంచాయతీ గుంజవరం గ్రామరేషన్‌షాప్‌నెంబర్ 05030 26లో గురువారం జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య, పోలవరం తహసిల్దార్ సాయిరాజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపులో ఉన్న బియ్యం పంచదార స్టాకును పరిశీలించారు.ఈ తనిఖీల్లో 9క్వింటాల 35 కేజీలు బియ్యం,నాలుగుప్యాకెట్లు పంచదార వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా రేషన్‌షాప్ డీలర్ జె.గంగ రాజుపై 6ఏ కేసు నమోదు చేసినట్లు తహసిల్దార్ సాయిరాజు తెలిపారు..పేద ప్రజలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా కొనుగోలు చేసిన నిల్వ చేసిన రవాణా చేసిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీవో హెచ్చరించారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరించాలి

**- యుటిఎఫ్‌చే డిఇఓ కార్యాలయం వద్ద సత్యాగ్రహ దీక్ష**




**ఏలూరు,మేజర్‌న్యూస్:** యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పోరాట కార్యక్రమాల్లో భాగంగా గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్యాగ్రహ దీక్ష చేయడం జరిగింది. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల కోసం ఇప్పటికే అధికారులకు ప్రాతినిధ్యం చేయడం జరిగినది అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద సత్యాగ్రహ దీక్ష చేయడం జరిగినది ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద సత్యాగ్రహ దీక్ష చేసి మధ్యాహ్నం డిఈఓ కార్యాలయంలో ఏడి 1 అవధాని గారికి ప్రాతినిధ్యం చేయడం జరిగినది.క్రింది సమస్యలు పరిష్కారం కోరుతూ ప్రాతినిధ్యం చేయడం జరిగినది . మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ ఖాతాలు తెరవాలి,మున్సిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు ప్రమోషన్లు నిర్వహించాలి.మున్సిపల్ యాజమాన్యంలో కూడా పండిట్‌పిఇటి పోస్టు అప్‌గ్రేడేషన్ చేసి ప్రమోషన్లు ఇవ్వాలి మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను అర్హులైన వారికి ప్రమోషన్లు కనిపించాలన్నారు. సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీన పెద్ద ఎత్తున విద్యాశాఖ కమిషనర్ వారి కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించడం జరుగుతుందన్నారు.

సత్యాగ్రహ దీక్షలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ రుద్రాక్షి, జిల్లా సహాధ్యక్షులు జి వెంకటేశ్వరరావు జిల్లా కార్యదర్శి మున్సిపల్ వింగ్ కన్వీనర్ ఈ శివశంకరరావు జిల్లా కార్యదర్శి ఎన్ రాంబాబు రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిని ఏలూరు నగర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ పర్వీన్ బేగం జొన్నకూటి రాజారావు నగర శాఖ నాయకులు కోరాడ కిరణ్ కుమార్ టీ మారుతి కే మహంకాళి రావు కె.వి అప్పారావు కే.దొరబాబు కె.శ్రీనివాస్ అనేకమంది మున్సిపల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆత్మ విశ్వాసంతో వైకల్యాన్ని అధిగమించాలి



**అగిరిపల్లి,మేజర్‌న్యూస్:** పుట్టుకతో గానీ, ప్రమాదంలో గానీ శరీర అవయవాలు కోల్పోయిన వారు, కృత్రిమ అవయవాలు ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని, వైకల్యాన్ని అధిగమించాలని విజయవాడ నగర పాలక సంస్థ,23వ డివిజన్ కార్పొరేటర్,టిడిపి ఫ్లోర్ లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి అన్నారు. మండలం లోని తోటపల్లి లో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలోగురువారం నెల్లిబండ్ల శైలజ, ఖాత. సువర్ణ,నవ నిర్మాణ్ గ్రూప్ డైరెక్టర్ అప్పల వెంకట సాయి నార్ల ఆర్థిక సహాయంతో విజయవాడకు చెందిన కె.గజేంద్ర రావు, ఎ.హేలి, ఎ.దుర్గా సత్యావతి లకు కృత్రిమ కాళ్ళను అందచేశారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ అంధ బాలలకు,ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాలలకు, దివ్యాంగులకు హీల్ సంస్థ చేస్తున్న సేవలను అయన అభినందించారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమములో ప్రముఖ సంఘ సేవకురాలు గౌరా జ్యోతి కుమారి, ఉయ్యూరు లక్ష్మి, డి.చైతన్య,ఎన్.సాయితేజ, హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.కోనేరు సత్య ప్రసాద్, కార్యదర్శి తాతినేని లక్ష్మి, సిఈఓ కూరపాటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మండలంలో గ్రామ సభలు

**- తహశీల్దార్ రాజరాజేశ్వరి**



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాలమేరకు మండలంలోని పలు గ్రామాల్లోశుక్రవారం నుండి రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ రాజరాజేశ్వరి తెలిపారు. భూములకు సంబంధించి అనేక అనుమానాలను రైతులు నివృత్తి చేసుకునేందుకు ఈ సదస్సులు ఉపయోగపడతాయని తాసిల్దార్ తెలిపారు. ఈనెల 18వ తేదీన ఉదయం 9 గంటలకు గొంది సచివాలయం దగ్గర గ్రామ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. 19న చిట్టవరం, 21న చినమామిడిపల్లి, 22న సరిపల్లి, 23 న లికిత పూడి, 24న సీతారాంపురం,25న కే.బేతపూడి గ్రామాల్లోసభలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు. ఈ సభలలో తాసిల్దార్‌తో పాటు మండల రెవెన్యూ అధికారి, గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ, మండల సర్వేయర్లు పాల్గొంటారని వివరాలకు స్థానిక విఆర్ఓ ను సంప్రదించాలని రాజరాజేశ్వరి తెలిపారు.

## గ్రామాలను అబివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ

**- ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** చింతలపూడి మండలంలోని ప్రతి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని శాసనసభ్యులు రోషన్ కుమార్ నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ చేశారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులు,కూటమి నాయకులతో కలసి ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని ఇప్పటికే కామవరపుకోట లింగపాలెం మండలాల్లో సీసీ రోడ్ల శంకుస్థాపన పూర్తయిందని అన్నారు. గురువారం చింతలపూడి మండలంలో శంకుస్థాపన కార్యక్రమం పూర్తవుతుందని,జంగారెడ్డిగూడెం మండలంలో పూర్తి కావలసి ఉందని తెలిపారు.

# దేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలి





**- జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ**
**- ఉత్సాహంగా జిల్లాస్థాయి యువజనోత్సవాలు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** దేశ సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే గురుతరమైన బాధ్యత యువతపై ఉందని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. గురువారం స్థానిక సిహెచ్ ఎస్ డి సెయింట్ థెరిస్సాస్ (అటానమస్) మహిళా కళాశాలలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యువజనోత్సవాలు 2024 నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ జ్యోతి ప్రజ్వలనచేసి యువజనోత్సవాలను ప్రారంభించారు. అనంతరం స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సంస్కృతి, సాంప్ర దాయాలను యువత కాపాడాలన్నారు.యువతలో ఉన్నప్రతిభను వెలికి తీయుటకుయువజనఉత్సవాలుఎంతగానో దోహదపడతాయన్నా రు.కళా ప్రదర్శనల ద్వారాజిల్లా ఖ్యాతిని జాతీయస్థాయిలోకి తీసుకువెళ్లాల న్నారు. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మార్చడానికి కృషి చేస్తున్నారన్నారు. సెట్ వెల్ సిఇఓ కె.ఎస్. ప్రభాకరరావు మాట్లాడుతూ రానున్న జనవరి 12వ తేది స్వామి వివేకనంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేయబడటం జరుగుతుందన్నారు. ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ అండ్ టెక్నాలజీ,జానపద నృత్యం గ్రూపు,జానపద గీతం గ్రూపు,జానపద నృత్యం సోలో,జానపద గీతం సోలో, కవిత్వం, స్టోరి రైటింగ్, పెయింటింగ్, వక్తృత్వ అంశాల్లో పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ డి.కిషోర్, డిఆర్డిఏ పిడి ఆర్. విజ యరాజు, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎన్ఎస్ కృపావరం, జిల్లా ఉపా ధికల్పనాధికారి సి.మధు భూషణరావు, ప్రభుత్వ ఐటి కాలేజ్ ప్రిన్సి పాల్ రజిత, ఆర్టిస్టు యం.కాంతారామ్, మ్యూజిక్ డైరెక్టర్ డా.వాసు, యం.డి. ఖాజావలి, జి. ప్రవీణ్ కృష్ణ, గండికోట రాజేష్, సిహెచ్ ఎస్ డి సెయింట్ థెరిస్సాస్ (అటానమస్) మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డా.మెర్సీ,టూరిజం అధికారి పట్టాభి, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రామాయణంతో జీవన విధానాన్ని నేర్పిన వాల్మీకి మహర్షి





**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** ప్రపంచంలోనే మొట్టమొదటి సంస్కృతంలో ఆదికావ్యమైన రామాయణం"ద్వారా శ్రీరాముని పాత్రతో ఆదర్శవంత మైన కుటుంబ జీవన విధానాన్ని, నైతిక విలువలను,ప్రజా పరిపాలనను అందించిన రామాయణ సృష్టికర్త ఆదికవి వాల్మీకి మహర్షి అని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పరిపాలనాధికారి తనికెళ్ల సత్య రవికుమార్ అన్నారు. గురువారం వంకవారిగూడెం వాల్మీకి విజ్ఞాన్ కేంద్రం పాఠశాల నందు వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వక్తగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రధానోచార్యులు ఎంవి ఎస్ సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు.వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించడం ప్రశంసనీయమైనదని, ప్రతి ఒక్కరూ వాల్మీకి జీవితాన్ని, నైతిక,మానవతా, ధార్మిక విలువలను అందిస్తున్న రామాయణాన్ని చదివి ఉన్నతులుగా ఎదగాలని పాఠశాల ఆచార్యులు వేదుల జనార్ధనరావు పిలుపునిచ్చారు. తొలుత వాల్మీకి విగ్రహానికి పుష్పమాలను వేసి,వాల్మీకి విరచిత రామాయణ గ్రంథానికి పూజలు చేశారు. వాల్మీకి రామాయణం పై విద్యార్థులలో పోటీ తత్వ అలవరుచుటకు క్విజ్ నిర్వహించారు. క్విజ్ విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల విద్యార్థి కొవ్వాసి భాను ప్రకాష్ వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని బ్లాక్ బోర్డ్ పై వేసి అలరించాడు. పాఠశాల ఉపాధ్యాయులు కే గౌరీ శ్రీ,వి కామేశ్వరి, కే. వెంకటేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# తరుణ్, శ్రియా శరణ్ సందడి చేసిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్ 2..
## ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో!




**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు నిరంతరం వినోదాన్ని అందించే ఛానల్ జీ తెలుగు. నటీనటులను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం మాదిరిగానే 2024 సంవత్సరానికిగానూ ప్రతిష్టాత్మక జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ను ఘనంగా నిర్వహించింది. టాలీవుడ్ ప్రముఖులు, జీ తెలుగు తారల సందడితో కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమం మొదటి భాగం ఇప్పటికే ప్రసారం కాగా, రెండో భాగాన్ని ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ ఆదివారం మీముందుకు తెచ్చేందుకు సిద్ధమైంది. అలరించే ప్రదర్శనలు, హృదయాన్ని హత్తుకునే క్షణాలు, మరపురాని అనుభవాలతో తెలుగు టెలివిజన్ స్ఫూర్తిని ప్రతిబింబించే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2 అక్టోబర్ 19 సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానుంది. తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్ 2 మరోసారి వారిని అలరించేందుకు సిద్ధమైంది. ఎనర్జిటిక్ యాంకర్స్ సుధీర్, వర్షిణి ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఆషిక, సౌందర్యల అద్భుతమైన ప్రదర్శనతో అన్ని సీరియల్ కుటుంబాల ప్రత్యేక ఎంట్రీతో ఘనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మేఘసందేశం సీరియల్ నటి భూమి నృత్య ప్రదర్శన ఈవెంట్కి మరింత సంప్రదాయ కళను తీసుకొచ్చింది. యాంకర్వర్షిణి జీ హీరోలందరితో కలిసి అద్భుతమైన మాస్ డాన్స్తో వీక్షకుల్లో ఉత్సాహంనింపింది. టాలీవుడ్ లవ్లీ పెయిర్ తరుణ్, శ్రియశరణ్ ఎంట్రీ షో మరింత ఆహ్లాదంగా సాగింది. శ్రియ సినిమాల్లోని ప్రసిద్ధిగాంచినసన్నివేశాలను డ్రామా జూనియర్స్ పిల్లలు రీక్రియేట్ చేసి నవ్వులు పూయించారు.తరుణ్తో జీ తెలుగు తారల అల్లరి, శ్రియ డాన్స్పెర్ఫామెన్స్ షోకి హైలెట్గా నిలిచాయి. ఉత్తేజకరమైన, వినోదభరిత మైన, భావోద్వేగభరితమైన ప్రదర్శనలతో కార్యక్రమం ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. మీప్రియమైన తారలు వారి అసాధారణ ప్రతిభ,సృజనాత్మకత, అంకితభావాన్ని ప్రశంసిస్తూ ప్రతిష్ఠాత్మక జీకుటుంబం అవార్డులు 2024 అందుకున్నక్షణాల్లో జీ తెలుగు వేదికగా మీరూ భాగంకండి!

# మోహిని అలంకరణలో చిన్న వెంకన్న



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: ద్వారకా ధీశుని ఆశ్వీజమాస తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గోవింద నామ స్మరణతో శేషాచల కొండలు పులకించిపోతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా రోజుకో అవతారంలో దర్శన మిస్తున్న వెంకటేశ్వర స్వామివారు భక్తులను కటాక్షిస్తున్నారు.ఉత్సవాల్లో భాగంగా 5 రోజైన గురువారం ఉదయం మోహినీ అవతారంలో శ్రీనివాసుడు భక్తులను కటాక్షించారు.శృంగార రసాధి దేవతగా సర్వాలంకార భూషితుడై భక్తులకు దర్శనమిచ్చారు. ముగ్ధమనోహర మోహిని,ఆ వెన్నంటే వెన్నదొంగ కృష్ణుడు మాయా జగత్తు నుంచి భక్తులను బయటపడేయటమే మోహినీ అవతారం యొక్క పరమార్థం. బ్రహ్మోత్సవాల సందర్భంగా పురవీధులలో వీధుల్లో సింహ వాహనంపై భక్తజన బృందాలు చెక్కభజనలు,మంగళ వాయిద్యాల నడుమ, కోలాటాలతో స్వామివారిని ఆరాధించారు.

# సింహ వాహనంపై విహరించిన స్వామి అమ్మవార్లు



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆశ్వీజ మాస తీరు కల్యాణ మహో త్సవాలలో భాగంగా 5వ రోజు సింహ వాహనంపై అలివేలు మంగా ఆండాళ్ అమ్మవార్ల సమేతంగా కొలువైన ఆ దేవదే వుడు గురువారం ఉదయం క్షేత్ర పురువీ ధులలో భక్తులకు దర్శన మిచ్చారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులను సింహవాహ నంపై ఉంచి అర్చకులు పూలతో అలంకరిం చారు. యోగమూర్తిగా అభయ హస్తాన్ని ఇస్తూ ఉన్న శ్రీవారికి వీరాజనాలు సమర్పించారు. అట్టహాసంగా తిరువీదులకు తరలి వెళ్లిన స్వామి అమ్మవార్లను భక్తులు కొలిచి హారతులు ఇచ్చి పూజలు నిర్వహించుకున్నారు.

## పాన్ ఇండియాస్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు
## : ముఖ్య అతిథిగా బండారు



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్:** యంగ్ రెబల్ స్టార్ పుట్టినరోజు వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. ప్రభాస్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షుడు చింతపల్లి రవి ఆధ్వర్యంలో మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా మాజీ శాసనసభ్యులు, ప్రభాస్ మిత్రుడు బండారు మాధవ నాయుడు పాల్గొన్నారు. మాధవ నాయుడు ఇంటి వద్ద నుండి ర్యాలీగా బయలుదేరి దర్గా సెంటర్లో కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా మిషన్ హై స్కూల్ రోడ్ నుండి స్వర్ణాంధ్ర కళాశాల వద్దకు చేరుకున్నారు.కళాశాల గేటు వద్ద కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మాధవ నాయుడు మాట్లాడుతూ అభిమానులందరినీ ప్రభాస్ ఏమని పిలుస్తారు అని అడగగా ఫ్యాన్స్ డార్లింగ్స్ డార్లింగ్ అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

మొగల్తూరు ముద్దుబిడ్డ ఫ్యాన్ ఇండియా సూపర్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుక లో పాలు పంచుకుంటూ తన పూర్వజన్మ సుకృతమని ప్రభాస్ లాంటి మిత్రుడు నాకు దొరకటం అదృష్టం అన్నారు. రాష్ట్ర ప్రభాస్ ఫ్యాన్స్ అధ్యక్షులు చింతపల్లి రవి మాట్లాడుతూ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రలలో ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రభాస్ అభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.6 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ






– శాసనసభ్యులు చిర్రి బాలరాజు

**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్.** మండలంలోని ఎస్సీ ఎస్టి బీసీ ప్రాంతాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 6కోట్లతో సిసిరోడ్ల నిర్మాణానికి గురువారం పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు భూమి పూజ చేశారు. రామన్నపాలెం,చంద్రమ్మ కాలనీ, తాటియాకులగూడెం, జీలుగుమిల్లి, దర్భ గూడెం, పి అంకంపాలెం గ్రామాలలో శాసనసభ్యులు బాలరాజు సుడిగాలి పర్యటన చేసి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలతో గ్రామాల రూపురేఖలు మారన్నయని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ పేరుతో ఒకేసారి రికార్డ్ స్థాయిలో సిమెంట్ రహదారుల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనుల నిర్వహణకు చర్యలు తీసుకోవడం ఓ చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు.జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దమణుగు రవికుమార్ మాట్లాడుతూ పల్లెల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం చేస్తున్న భూమి పూజకే పండగ వాతావరణం వచ్చిందని సిసి రోడ్ల నిర్మాణాలు పూర్తయిన తర్వాత గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యాన్ని చూడబోతున్నట్లుపేర్కొన్నారు.ఇంతటిచక్కటి కార్యక్రమాన్ని రూపొందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మహర్షి చరిత్రను తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ కోర్సపోచమ్మ, జనసేన, టిడిపి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, సుంకవల్లి సాయి కృష్ణ, బిజెపి జిల్లా నాయకులు చాత్రాతి ప్రసాద్, కొండపల్లి దుర్గాప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు ఎంపీటీసీ నాలి శ్రీనివాస్, సర్పంచ్ వనమా రాంబాబు, రాయి సుబ్బారావు, ఎంపీడీవో కే విజయలక్ష్మి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో జాన్ వెస్లీ, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, ఏపీఎం ఝాన్సీ, పలు శాఖల అధికారులు కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదికవి వాల్మికి మహర్షికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

**ఏలూరు,మేజర్ న్యూస్:** మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారావారి మార్గంలో పయనించి అనుకున్న లక్ష్యాలను సునాయాసకంగా సాధించకలుగుతారని వాల్మికి మహర్షి జీవిత చరిత్ర నిదర్శనమని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో గురువారం జిల్లా బి.సి. సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మికి మహర్షి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా వాల్మికి మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ సంస్కృతంలో రామాయణాన్ని ఆదికావ్యంగా వ్రాసిన వాల్మికి మహర్షి ఆదికవిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, జిల్లా రజికసంఘం జిల్లా అధ్యక్షులు సిహెచ్ కట్లయ్య, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు తదితరులు మహర్షి వాల్మికి గుణగణాలను వివరించారు.కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమాధికారి ఆర్.వి.నాగరాణి, బి.సి. కార్పోరేషన్ ఇడి డి. పుష్పలత, డిఆర్డిఏ పిడి ఆర్ విజయరాజు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. భాస్కర్, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎన్.ఎస్. కృపావరం, డిపివో కె. అనురాధ, సెట్ వెల్ సిఇఓ కె. ప్రభాకరరావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, పశు సంవర్ధక శాఖ జెడి జి. నెహ్రూబాబు, ఎపిఎంఐపి పిడి రవికుమార్, సెరీ కల్చర్ డిడి డి.వాణి తదితరులు పాల్గొని మహర్షి వాల్మికికి నివాళులర్పించారు.




# రైతులకు ప్రయోజనం చేకూరేలా పనులు

: జెసి రాహుల్ కుమార్ రెడ్డి

**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** రైతులకు, ముంపు గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా వివిధ ఇరిగేషన్ పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ మండలం లోని దర్భరేవు డ్రైన్ కు సంబంధించి రూ.23 లక్షలతో చేపట్టిన పూడికతీత పనులు, యలమంచిలి మండలం కాజా అవుట్ ఫాల్ స్లూయిజ్ కు సంబంధించి రూ.20 లక్షలతో చేపట్టిన షట్టర్ పనులు, రుస్తుం బాధ మీడియం డ్రైన్, నత్తలావ మైనర్ డ్రైన్‌కు సంబంధించి రూ.7.70 లక్షలు, బియ్యపు తిప్ప గ్రామంలో నల్లిక్రిక్ బండ్ పనులు రూ.12 లక్షలతో చేపట్టిన పనులను సంబంధించిన శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఈ పనులకు సంబంధించిన నిధులను గత సంవత్సరం నవంబర్ నెలలో పూర్వపు కలెక్టర్ ఎమర్జెన్సీ నిధుల నుండి మంజూరు చేయడం జరిగిందని ఇరిగేషన్ శాఖ అధికారులు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి వివరించారు. ఈ పర్యటనలో నర్సాపురం ఆర్డీవో దాసిరాజు, నరసాపురం తాహసిల్దార్ టి.రాజ రాజేశ్వరి, పాలకొల్లు తహసిల్దార్ వై.దుర్గాకిషోర్, గోదావరి హెడ్ వర్క్ డివిజన్ కె.కాశీ విశ్వేశ్వరరావు, సిహెచ్ సత్యనారాయణ, కన్జర్వెన్సీ ఏఈ సుబ్బారావు, జె. ఈ కె. పావణ్య తదితరులు ఉన్నారు.



## నూతన సంవత్సర క్యాలెండర్ ,డైరీ ఆవిష్కరణ



ద్వారక తిరుమల,మేజర్ న్యూస్: రాష్ట్ర దేవాలయాల్లో ప్రముఖ దేవాలయమైన చిన్న వెంకన్న ఆలయ ప్రాముఖ్యత లను ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్, డైరీలను దేవాలయ చైర్మన్ సురానేని వెంకట సుధాకర్ రావు, ఫౌండర్ ట్రస్ట్ నివృత్తరావు, ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి గురువారం ఉదయం ఆవిష్కరించారు. దేవస్థానం 2025 సంవత్సరం సింగల్ క్యాలెండర్ రూ 35లు చొప్పున,13 పేజీల మల్టీ క్యాలె ండర్ రూ130లు, డైరీ ఒక్కంటికి రూ 150లు చొప్పున అలివేటి మండపంలోని కౌంటర్ వద్ద విక్రయిస్తున్నట్లు ఈవో తెలిపారు.

## గ్రామ నూతన సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన సావిత్రి



ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: గ్రామ నూతన సర్పంచ్‌గా బొండాడ సావిత్రి గురువారం ఉద యం బాధ్యతలు స్వీకరిం చారు.మాజీ సర్పంచ్ కుంటం స్వర్ణలత పంచాయితీ సొమ్ము దుర్వినియోగం చేసినట్లు అధికారులు తనిఖీలలో తేలడంతో సర్పంచ్ పదవి నుంచి జిల్లా కలెక్టర్ వెంట్రి సెల్వ స్వర్ణలతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.15 రోజులులోపు దుర్వినియోగమైన సొమ్మును స్వర్ణలత నుండి రికవరీ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉప సర్పంచ్‌గా ఉన్న బోండాడ సావిత్రి నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామ సర్పంచిగా బాధ్యతలు స్వీకరి ంచిన సావిత్రిని కలిసిన పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకు ండా గ్రామ అభివృద్ధికి,తాను సాయి శక్తుల కృషి చేస్తానని తెలిపారు.

## టిడిపి నేత సుంకవల్లికి ఎమ్మెల్యే మద్దిపాటి పరామర్శ



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని దేవినేనివారి గూడెం గ్రామంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు సుంకవల్లి బ్రహ్మయ్య ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు,మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ మండల పార్టీ నాయకులు పోలిన శ్రీనివాస్,తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.బుట్టాయి గూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ కేత నాగ సుబ్రహ్మణ్యం నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు,మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు కేతా గౌరీశ్వర రావు,పార్టీ నాయకులు నాదెండ్ల వేణు,జనసేన పార్టీ నాయకులు, జుత్తిగ శ్రీను,మిడత రామకృష్ణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఉద్యోగుల సొసైటిచే రూ.50 వేల విరాళం



**ఏలూరు, మేజర్ న్యూస్:** విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఏలూరు ఇరిగేషన్ ఎంప్లాయిస్ కోపరేటివ్ త్రి డెట్ వారు గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధికి 50వేల రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కె.వెట్రి సెల్వికి జిల్లా ఇరిగేషన్ ఎస్సీ సిహెచ్ దేవ ప్రకాష్ అందజేశారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ త్రిడెట్ జనరల్ సెక్రెటరీ బాపయ్య,జాయింట్ సెక్రెటరీ డి రమణ పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత నాదే

– గొల్లవాని తిప్ప,గుట్లపాడులో పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**భీమవరం,మేజర్ న్యూస్:** గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పల్లె పండగకి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం గొల్లవాని తిప్పా,గుట్లపాడు గ్రామంలో నిర్వహించిన 'పల్లె పండగ" కార్యక్రమంలో భాగంగా సుమారు రూ 98 లక్షలతో 4 సీసీ రోడ్ల పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. గొల్లవానితిప్ప గ్రామంలోని గొంది నుంచి ఎల్ విఎన్ పురం బ్రిడ్జి వరకు రూ 40 లక్షలతో 435 మీటర్ల సీసీ రోడ్డు, మీ సేవ సెంటర్ నుంచి లెస్ పార్క్ వరకు రూ 20 లక్షలతో 217 మీటర్ల సీసీ రోడ్డు, గుట్లపాడు గ్రామంలో జె నాగేశ్వరరావు ఇంటి నుంచి రామాయణం బోస్ ఇంటి వరకు రూ 10 లక్షలతో 110 మీటర్ల సీసీ రోడ్డు, ముత్యాలమ్మ గుడి దగ్గర నుంచి జెపి హైస్కూల్ వరకు రూ 28 లక్షలతో 319 మిటర్ల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అంజిబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భీమవరం మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేసే బాధ్యత తనదని, గ్రామాభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తూ పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టిందని, కూటమి ప్రభుత్వంలో గ్రామాలకు మహర్దశ ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు మోకా శ్రీనివాస్, కౌరు పృద్వి శంకర్,బండి రమేష్ ,బొడ్డు మోహన్, చీడే కృష్ణ ,కోయలగడ్డ గణపతి,గుద్దటీ త్రిమూర్తులు, పోకల కిషోర్, ఎంపిటిసి తాతపూడి రాంబాబు, కొట్టు మాణిక్యాలరావు, గరికపాటి సురేష్,కోళ్ల అబ్బులు,కారుమూరి సత్యనారాయణ మూర్తి, కొప్పర్తి పల్లారావు, కొప్పర్తి నారాయణ రావు, పంచాయతీ డిఈ, వీ ఆర్వో తదితరులు పాల్గొన్నారు.

## ఆరు చౌక దుకాణాలపై కేసులు నమోదు



**ఏలూరు,మేజర్ న్యూస్:** జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి పిడిఎస్ బియ్యం, పంచదార, కందిపప్పు కార్డుదారులకు సక్రమంగా పంపిణీ జరిగే విధంగా చూడాలని అవును ఆదేశించారు. జిల్లాలో గల ఎం ఎల్ ఎస్ పాయింట్స్, చౌక దుకాణాలు ఎం డి యు ఆపరేటర్ల పనితీరు పై పౌరసరఫరాల శాఖ రెవిన్యూ అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా పౌరసరఫరాల అధికారిఆర్ఎస్ఎస్ సత్యనారాయణ రాజు ని జిల్లాలో గల మొత్తం చౌక దుకాణాలను తనిఖీ నిర్వహించి ఎక్కడైనా డీలర్లు సక్రమంగా పంపిణీ చేయక లకు అసౌకర్యం కలిగించినట్లయితే వారిపై చర్యలు తీసుకొనవలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లావ్యాప్తంగా గల చౌక దుకాణాలు అన్నింటిని అకస్మికంగా తనిఖీ నిర్వహించడం జరిగిందని, తనిఖీలలో భాగంగా జిల్లాలో 6 చౌక దుకాణాలపై 6ఎ కేసులు నమోదు చేసి ఉన్నామని, డీలర్లు పై క్రమశిక్షణ చర్య తీసుకొని విధుల నుండి తొలగించడం జరిగినదని డీఎస్ఓ ఒక ప్రకటనలో తెలిపారు. కార్డుదారులకు ఇబ్బంది లేకుండా వేరొకరిని నియమించి చర్యలు తీసుకోవటం జరిగినదని డీఎస్ఓ సత్యనారాయణ రాజు పత్రికా ముఖంగా తెలియజేశారు. ఇకనుండి తరచుగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందని నిత్యవసర వస్తువులు పంపిణీలో ఏమైనా అవకతవకలు ఉన్నట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకొనటం జరుగుతుందని డీఎస్ఓ తెలిపారు.

## నేడు రామకృష్ణాపురం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఏలూరు మండలం ,33 కేవి ఏలూరు సబ్ స్టేషన్ లోమరమ్మతులు చేయుటకు 18వ తేది శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మద్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగును. అందువల్ల రామకృష్ణ పురం, గులాబీ తోట, నెహ్రూ కాలనీ, విజయ గార్డెన్స్, మినీ బై పాస్,పవర్ పేట,పాత బస్టాండ్ ,గూడ్స్ షెడ్ రోడ్డు, వసంత మహల్ సెంటర్ ,పడమరవీది ,గొల్లయగూడెం ,సుబ్రహ్మణ్యం కాలనీ ,వంగాయ గూడెం ,గాంధీ కాలనీ,పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.ఎం. అంబేద్కర్ తెలిపారు.

## నేడు కొమడవోలు పరిధిలో విద్యుత్ కోతలు

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు మండలం , ఏలూరు కొమడవోలుడి 4 సెక్షన్ పరిధి లో ఉన్న కొమడవోలు–ఆటోనగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ కోతలు విధించనున్నారు. ఆటోనగర్, కొమడవోలు, తూర్పు లాకులు, సాయి నగర్ 11 కెవి చాటపర్రు – గుడివాక లంక ఫీడెర్ పరిధిలోగల తిమ్మారావు గూడెం, కోటేశ్వర దుర్గాపురం, మాధవపురం లైన్లో గల చెట్లు నరుకుటకు గాను ది. 18వ తేదీ శుక్రవారం ఉదయం 8 గం.ల నుండి మధ్యాహ్న 1 గం.ల వరకు పైన పేర్కొన్న పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్ ,ఏలూరు కె.ఎం. అంబేద్కర్ తెలిపారు.వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా కోరారు.

# పటిష్టంగా నూతన అక్షరాస్యత కార్యక్రమం : డిఆర్ఓ



**భీమవరంమేజర్ న్యూస్:** నూరు శాతం అక్షరాస్యత లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన అక్షరాస్యత కార్యక్రమం ఉల్లాస్ జిల్లాలో అమలుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ డిఆర్ఓ ఛాంబర్ నందు జిల్లాస్థాయి కన్వర్జెన్సీ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులు, ఆయాలు, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే నైట్ వాచ్మెన్లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు దృష్టి సారించాలన్నారు. సాయంత్రం ప్రైమరీ స్కూల్స్ భవనాల్లో తరగతులను నిర్వహించాలని, ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సెక్రెటరీ నోడల్ అధికారిగా వ్యవహరించాలని తెలిపారు మండలాల వారిగా అక్షరాస్యత లక్ష్యాలను నిర్దేశించి ప్రైమరీ స్కూల్స్ భవనాలను అందుబాటులో ఉంచి శిక్షణ ఇవ్వాలని కోరారు. జిల్లా, మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. విఓఏలు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ ద్వారా వాలంటీర్ టీచర్లను, నేర్చుకునే వారిని గుర్తించాలని చెప్పారు.వాలంటీరు టీచర్లు ఉల్లాస్ యాప్ ద్వారా నేర్చుకునే వారి పేర్లను నమోదు చేయాలని తెలిపారు. సమావేశంలో వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జి.సిహెచ్.ప్రభాకర్, కమిటీ సభ్యులు డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డీఈవో జి.నాగమణి, ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, డిపిఆర్ఓ టీ.నాగేశ్వరరావు, డిపిఓ బి.అరుణశ్రీ ,జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి వై.దోసిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 21,22 తేదీల్లో జరిగే జాతీయ రైతు సదస్సు జయప్రదం చేయండి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ రంగ సమస్యలపై అక్టోబర్21, 22వ తేదీల్లో విజయవాడలో జరుగనున్న జాతీయ రైతు సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ కోరారు. గురువారం ఏలూరులోని అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించారు. సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అక్టోబర్ 21, 22 తేదీల్లో విజయవాడలో జరుగు జాతీయ రైతు సదస్సులో కేరళ రాష్ట్ర మంత్రి ఎం.బి.రాజేష్, అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) జాతీయ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్, విద్యుత్తు రంగ నిపుణులు డాక్టర్ కె.అశోక్ రావు, ఇరిగేషన్ రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎం వెంకటేశ్వర రావు తదితర ప్రముఖులు పాల్గొంటారని చెప్పారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు సిరిబత్తుల సీతారామయ్య, కోనా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ట్రూ ఆఫ్ సర్దుబాటు కరెంటు చార్జీలు తగ్గించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** సిపిఎం ఏలూరు నగర కమిటీ సమావేశం గురువారం కె రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ నగర కార్యదర్శి పి కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ,జనసేన ,బిజెపిల కూటమి ప్రభుత్వం విద్యుత్తు రంగంలో అమలవుతున్న ట్రూ ఆఫ్, సర్దుబాటు కరెంటు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ గత వైసిపి ప్రభుత్వాన్ని ఎండగడుతూ,ఈ ధరలు ,చార్జీల పెంపు దలపై బా దుడే బాదుడు కార్యక్రమం కూడా చేసిందని గుర్తు చేశారు. కాబట్టి మరలా కూటమి ప్రభుత్వం కూడా వైసీపీ మాదిరిగానే ప్రజలపై చార్జీల బాదుడు పెట్టవద్దని హితవు పలికారు. ప్రత్యేకించి సర్దుబాటు, ట్రూ ఆఫ్ పేర్లతో పెరిగిన కరెంటు చార్జీలు సామాన్య మధ్య తరగతి ప్రజలకు తలకు మించిన భారంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నగర కమిటీ సభ్యులు బి జగన్నాథరావు, వివిఎన్ ప్రసాద్, జి రవి కిషోర్, వైయస్ కనకారావు, ఎం అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షికి నివాళులు



ఏలూరు,మేజర్ న్యూస్: పోలీస్ ప్రధాన కార్యాలయంలో వాల్మీ కి జయంతిని పురస్కరిం చుకొని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్ర రావు వాల్మీకి జయంతి నేపథ్య ంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ వాల్మీకి భారతీయ ఇతిహాస కావ్య మైన రామాయణం రచయితగా భారతదేశంలో గౌరవించబడ్డాడు అని కీర్తించినారు వాల్మీకి స్వయంగా రామాయణంలో ప్రధాన పాత్రలో కనిపిస్తాడు ,సాంప్రదాయ భారతీయ కవిత్వంలో వాల్మీకి అని వారి కీర్తి చిరస్మరణీయ మైనదని అన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి మిఠాయిలు అంద చేసిన అదనపు ఎస్పి అడ్మిన్ ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ ఎస్ ఎస్ శేఖర్,ఏ ఆర్ డిఎస్పీ శ్రీహరి ,పోలీస్ ప్రధాన కార్యాలయం ఏఓ శ్రీ బి.వి.ఎస్.ఆర్.కె నాయక్,డి సిఆర్బి,ఇన్స్పెక్టర్ ,బి.విజయ్ కుమార్ ,ఆర్ఎస్ఐలు భాస్కర రావు ,శివ ప్రసాద్ సతీష్ లు పోలీస్ సిబ్బంది ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనుల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు





### - వాల్మీకికి నివాళులర్పించిన జెసి ధాత్రిరెడ్డి

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** గిరిజనులు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించి మెరుగైన ధర కల్పిస్తామని జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ పివో పి. ధాత్రిరెడ్డి తెలిపారు. గురువారం ఐటీడీఏ, కె.ఆర్.పురం వారు కన్నాపురం నందు గెడ్డపల్లి గ్రామా గిరిజనుల చే ఏర్పాటు చేసిన, ప్రకృతి వన్ ధన్ వికాస్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సందర్శించారు.అనంతరం కె.ఆర్.పురం ఐటిడిఏ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మికి చిత్రపటానికి జెసి పి. ధాత్రిరెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఐటీడీఏ మీటింగ్ హాల్‌లో డివిజినల్ అధికారులతో వన్ ధన్ వికాస కేంద్రాల (విడ వికె), గిరిజన సంఘాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడానికి ఉద్దేశించిన పి.ఎం. జన్ మాన్, ఇంజనీరింగ్ పనులు, గిరిజన సంక్షేమ విద్య పై సమీక్షా సమావేశం నిర్వహించారు. పి.ఎం. జన్ మాన్ పథకం లో భాగంగా అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష నిర్వహించి అన్ని పి.వి.టి.జి గ్రామాలలో నూరుశాతం లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశిం చారు. కార్యక్రమం ఐటిడిఏ ఎపివో పి.వి.ఎస్ నాయుడు, వెలుగు ఎపిడి ఏజెన్సీ మండలాల ఎపిఎంలు పాల్గొన్నారు.

## శ్రీరాముని వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి చాటిన వాల్మీకి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ దారిదోపిడి చేసే స్థితి నుండి ప్రపంచానికి దారి చూపే రామాయణ మహాకావ్య రచన చేసిన మహర్షి వాల్మీకి జీవితాన్ని, కవిత్వాన్ని గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం తెలుగు అధ్యాపకులు ఎస్ పరమేశ మాట్లాడుతూ భారతీయ ధర్మానికి, నైతికవర్తనానికి దారులు చూపిన శ్రీరాముని వ్యక్తిత్వాన్ని ప్రపంచానికి చాటిన వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని వివరించారు.సిపిడిసి సభ్యులు ఎల్ వెంకటేశ్వరరావు విద్యార్థులు నుద్దేశించి ప్రసంగించారు.

అనంతరం లయన్స్ జోన్ చైర్మన్ దిడ్ల ఏంజిలో,స్మార్ట్ సిటీ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎం శ్రీనివాసరావు వారి సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎం రాంబాబు,వివిధ విభాగాల అధ్యాపకులు వి.వెంకట్రావు,ఎం విజయ్ కుమార్,టీవీఎస్ పద్మావతి,ఎం కృష్ణ చైతన్య,టి వేంకట దుర్గా ప్రసాద్,డాక్టర్ పిఆర్ కావ్య శ్రీ, ఎస్ సుస్యలత,డి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కుక్కునూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం రాష్ట్ర మంతా గర్వించదగ్గ విషయమని ఎంపీడీవో నరసింహారావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహా రావు వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను వివరించారు. మహర్షి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిఓ మాధవ రావు జూనియర్ అసిస్టెంట్ అమర్ ఎంఆర్‌సి రమేష్, రామకృష్ణ అక్బర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు సజావుగా జరగాలి

**- రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు**
**- జెసి,ఐటీడీఏ పీవో ధాత్రి రెడ్డి వెల్లడి**

**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** జీలుగుమిల్లి పట్టిసీమ రోడ్డు నిర్మాణ పనులు సజావుగా జరగాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ దాత్రి రెడ్డి తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులతో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి మాట్లాడుతూ ఎన్ హెచ్ 365 బి బి రహదారికి 34 ఎకరాల రాయితీ భూములు పోతున్నట్లు తెలిపారు. జీలుగుమిల్లి నుండి పట్టిసీమ వరకు 40 కిలోమీటర్లు మొత్తం 250ఎకరాలు భూమి రోడ్డు విస్తరణ పనులకు పోతుందన్నారు. 150 ఎకరాలు పట్టా భూమి 34 ఎకరాలు జిరాయితీ భూమి ఉందని తెలియజేశారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా భూసేకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. భూసేకరణలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని కోరారు. కొన్ని నెంబర్లు ఎక్స్టెంట్ మిస్ అయినట్లు గ్రామస్తులు చెబుతున్నారని వాటికి అడిషనల్ ఏ 3 ప్రకారం కొత్త నోటిఫికేషన్ ఇచ్చి రైతులకు నష్టపరిహారం చెల్లించటం జరుగుతుందన్నారు. రోడ్డు నిర్మాణ పనులు సజావుగా జరగాలని అన్నారు. మాకు తెలియకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారని మాట



రాకుండా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. అనంతరం మండలంలోని కోట రామచంద్రపురం గ్రామం వద్ద పోలవరం మండలం గడ్డపల్లి గ్రామ గిరిజనులు ఏర్పాటుచేసిన ప్రకృతి వన్ దన్ వికాస కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఐటీడీఏ పీవో దాత్రి రెడ్డి సందర్శించారు. అనంతరం డివిజన్ లోని గిరిజన సంక్షేమం, ఇంజనీరింగ్ పనులపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో పీవి ఎస్ నాయుడు, వెలుగు ఏపీడి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జానపద నృత్య పోటీల్లో గురుకుల విద్యార్థినికి ద్వితీయ స్థానం



**పెదపాడు,మేజర్‌న్యూస్:** డిపార్ట్మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్, ఏలూరు వారిచే నిర్వహించబడిన డిస్టిక్ యూత్ ఫెస్టివల్ - 2024లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం,వట్లూరు విద్యార్థిని గొల్లె మహి ఫోక్ డాన్స్ విభాగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. సెయింట్ థెరిస్సా కాలేజ్, ఏలూరులో నిర్వహించిన పోటీల్లో ద్వితీయ స్థానం సాధించింది. కళాశాల ప్రిన్సిపల్ దాసరి మేరి ఝాన్సీ రాణితో పాటుగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమెకు అభినందనలు తెలిపారు.

## నేడు వంగాయగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**ఏలూరు, మేజర్ న్యూస్:** ఏలురు ఎపి ట్రాన్స్ కో 132 /33 కెవి ఏలూరు వంగాయగూడెం సబ్ స్టేషన్ లో అత్యవసర పనులు మరమత్తులు నిమిత్తం తేదీ. 18వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయబడును. ఈ క్రింది ప్రాంతాలలో ఏలురు టౌన్ , ఏలురు రూరల్, వట్లూరు, శాంతి నగర్, శనివారపు పేట, పూలపర్రు, కలెక్టర్ బంగ్లా, కలెక్టరేట్ ,ఆశోక్ నగర్, ఆర్ ఆర్ పేట, సంతోష నగర్, కోటదిబ్బ, ఏలురు వన్టౌన్, ఏలురు టూ టౌన్, ఏలురు త్రీ టౌన్, వెంకన్నట్యాంక్, కలపర్రు, పెదపాడు మండలం, కొత్తూరు జూట్ మిల్, తంగెల్లముడి, జానంపేట, ఏలూరు ఏరియాల నందు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.ఎం. అంబేద్కర్ తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## శ్రీరాముని దివ్య చరితను మానవాళికి అందించిన వాల్మీకి మహర్షి

**- టీడీపీతోనే బీసీలకు సముచిత స్థానం : ఎంపీ పుట్టా మహేష్**



**దిల్లీ / ఏలూరుసూర్య బ్యూరో : పురుషోత్తముడు** శ్రీరాముని దివ్య చరితను పరమ పవిత్రమైన రామాయణం రూపంలో వాల్మీకి మహర్షి ప్రపంచానికి అందించారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.బోయవానిగా జన్మించిన రత్నాకరుడు మహర్షిగా పరివర్తన చెందిన తీరు మానవ జీవితంలో మార్పును సూచిస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ గతంలో చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా బోయ, వాల్మీకి సోదరులు రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించాలని కోరిన విషయాన్ని కూటమి ప్రభుత్వం అధికారం రాగానే ఆదేశాలు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నందిగం సీతారామ తిలక్( బాబి),మాగంటి హేమ సుందర్,వీర్ల ప్రతాప్, నందిగం రవిచంద్ర (రవి), చల్లగొళ్ళ సుమన్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వాసవి మాత వెండి రథోత్సవం





**– 250 మంది కళాకారులతో,వాయిద్యాలతో నృత్య ప్రదర్శనలు**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రం 57వ శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా జరిగిన రథోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వలివెట్టి నటరాజు, అధ్యక్షులు కొర్లెపల్లి రాము, రథోత్సవ కమిటీ చైర్మన్ నారాయణ రాంబాబు శ్రీ ఆర్యవైశ్య సంఘం సభ్యుల ఆలోచనలతో ఐదు రాష్ట్రాలకు చెందిన 250 మంది కళాకారులతో వాసవి మాత రథోత్సవం రంగ రంగ వైభవంగా జరిగింది. వరుణదేవుడు భయపెట్టినప్పటికిని ప్రశాంత వాతావరణంలో సుమారు 500 మీటర్లు పొడవునా కళాకారులు భక్తులతో రహదారులు రద్దీగా మారాయి. ముందుగా 108 వెండి కలశాలతో 108 మంది మహిళలు వారి ముందు కళాకారులు విభిన్న వాయిద్యాల నడుమ భారీ బాణాసంచాతో, తమిళనాడుకు చెందిన డిజె సౌండ్ సిస్టంతో మెరిమెట్లు కలిపే లైటింగ్ తో ఊరేగింపు ముందుకు కదిలింది. ఆర్య వైశ్య సంఘ కార్యదర్శి నున్న సుందరరావు, కోశాధికారి బోగవిల్లి రమేష్, ఆలపాటి సత్యనారాయణ, వాసవి క్లబ్ అధ్యక్షులు నున్న ఆనంద్, వాసవి క్లబ్, వనిత క్లబ్, సభ్యుల సంయుక్తంగా ఈ కార్యక్రమాలను వివిధ కమిటీల సహాయ సహకారాలతో పర్యవేక్షించారు. ముందుగా తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాసరావు 3 గంటలకు కొబ్బరికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే పురవీధులలో తిరుగాడుతున్న ఏకైక వెండి రథం ఇక్కడే ఉండడం ప్రజలందరూ సుభిక్షంగా ఉండేందుకు కమిటీ వారు చేస్తున్న సౌకర్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం ఆర్యవైశ్య సంఘం పూర్వాధ్యక్షులు పేరూరి కాశయ్య, గ్రంధి సత్యనారాయణ, డైరెక్టర్లు సింహపురి మల్లి, ఆలపాటి అచ్యుతలక్ష్మి, నున్న శ్రీ నాగలక్ష్మి రథోత్సవ కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించారు.

# జన సురక్ష పథకాలపై అవగాహన

**– నేటి నుంచి 547 గ్రామ పంచాయితీల్లో కార్యక్రమాలు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రధాన మంత్రి సురక్ష భీమాయోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి గురించి జిల్లాలో గ్రామ పంచాయితీ స్థాయిలో నేటి నుంచి 2025 జనవరి,15 వరకు నిర్వహించే కార్యక్రమంపై అవగాహన ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లో గ్రామస్థాయిలో జనసురక్ష పథకాలపై అవగాహన కార్యక్రమాల అమలుపై లీడ్ బ్యాంక్ మేనేజరు డి.నీలాద్రి,బ్యాంకు అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై ఇన్సూరెన్స్ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్యాంకర్లు ప్రభుత్వ పథకాల గురించి జిల్లాలోని 547 గ్రామ పంచాయతీలలోని ప్రజలకు నేటి నుంచి జనవరి 15, 2025 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. జన సురక్ష పథకానికి సంవత్సరానికి రూ. 20 ప్రీమియం చెల్లించాలని,జీవన జ్యోతి పథకానికి సంవత్సరానికి 436 రూపాయలు చెల్లించవలసివుంటుందన్నారు. ఎవరైతే నమోదు చేసుకోవాలనుకుంటున్నారో వెంటనే మీ బ్యాంకు కి వెళ్లి నమోదు చేసుకోవాలని,మరిన్ని వివరాలకు బ్యాంకు అధికారులను సంప్రదించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ప్రధాన మంత్రి సురక్ష భీమ యోజన,ప్రధాన మంత్రి జీవన జ్యోతి గురించి జిల్లాలో గ్రామ పంచాయతి స్థాయిలో 2025 జనవరి,15 వరకు నిర్వహించే కార్యక్రమానికి అవగాహన,ప్రచారం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఉందన్నారు. గ్రామస్థాయిలో ఈ పథకాలపై అవగాహన కల్పించి ఎన్రోల్ మెంట్ చేయించేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన వాల్మీకి

**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం,మేజర్ న్యూస్:** రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయమని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొని మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి,జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను మనం రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని,రామాయణ మహాకావ్యాన్ని రచించడంద్వారా సీతారాముల సద్గుణాలను, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు, సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. రామాయణం సామాజిక నీతిని బోధిస్తుందన్నారు.వాల్మీకి మహర్షి24వేల శ్లోకాలతో, ఏడు కాండములుతో మానవాళికి అద్భుతమైన రామాయణంకావ్యాన్ని అందించారన్నారు. తొలుత వసతి గృహాల విద్యార్థులు స్వర్ణ కుమారి, ఏసు వాల్మీకి జీవిత చరిత్రను క్లుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె.ఎస్ ఎస్ గణపతిరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ వసతి గృహాల అధికారులు, సిబ్బంది విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మాల సంక్షేమ భవన నిర్మాణానికి సహకరించాలి

**– ఎమ్మెల్యే బడేటి చంటికి నాయకుల వినతి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** మాల సంఘాల నాయకులు శాసన సభ్యులు బడేటి. రాధాకృష్ణయ్య (చంటి)ని గురువారం మర్యాద పూర్వకంగా కలసి తమ్మిలేరు ఏటిగట్టు పై మాల కుల భవనానికి గత కలక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు ఇచ్చారని వివరించారు. మున్సిపల్ కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టి పూర్తిగా తన పూర్తి చేయించాలని కోరారు. ప్రస్తుత పరిస్థితిని పరిస్థితిని ఎమ్మెల్యే కి వివరించగా సహృదయంతో స్పందించి, నేను భవనంను పరిశీలించి, నా వంతుగా చేసే సహాయం చేస్తాను అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు ఎమ్మెల్యే బడేటి చంటిని అభినందించారు. మాల జాతి మల్టీపర్పస్ భవనంను పూర్తి స్థాయిలో నిర్మించుటకు మాల జాతి బిడ్డలం దరూ ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి సంజయ్,నేతల రమేష్ బాబు,డా.మెండెం సంతోష్ కుమార్,దాసరి ఆంజనేయులు, పాము శామ్యూల్,పల్లెం ప్రసాద్,టిఇఎన్‌డివి ప్రసాద్,దాసరి రమేష్, మెండెం. ఆనంద్, మేరుగు . సత్యనారాయణ, దాసరి. నాగేంద్ర కుమార్, దాసం.శ్యామ్, మాల జాతి యువ నాయకులు కాపు దాసి రవి, ఇ.విజయ్, దిలీప్, అనిల్ పాల్గొన్నారు.

## రూ.20 కోట్లతో పల్లె పండుగలో పలు అభివృద్ధి పనులు

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడి**



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్:** ఏలూరు రూరల్ మండలంలోని మాదేపల్లి, చాటపర్రు గ్రామాల్లో గురువారం జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు. చాటపర్రు గ్రామంలోని యాదవుల పేటలో రూ. 14లక్షల రూపాయలతో ఎంపిపి స్కూల్ నుంచి బాబుఖాన్ గూడెం వరకు నిర్మించనున్న బిటి రోడ్డు, మాదేపల్లిలోని బీసీ కాలనిలో మరో రూ. 9లక్షల రూపాయలతో నిర్మించనున్న డబ్ల్యూబిఎం రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కూటమి నాయకులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లా డుతూ, 'పల్లె పండుగ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలో 20కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని,సంక్రాంతికి పనులు పూర్తి అయ్యేలా,త్వరితగతిన అదేవిధంగా నాణ్యతతో కూడిన విధానంలో పనులు పూర్తి పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, క్లస్టర్ ఇంచార్జీ నేతల రవి, కొల్లేటి సంఘం నాయకులు సైదు సత్యనారాయణ, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీలత సహా పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం,మంచినీటి సరఫరా పై సమీక్ష



ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా పరిషత్ చైర్పర్సన్ వారి క్యాంపు కార్యాలయం నందు జిల్లా పంచాయతీ అధికారి అనురాధతో గ్రామ పంచాయతీలలో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యకలాపాలు గురించి చర్చించారు. మంచి నీటి సరఫరా పథకాల నిర్వహణ స్థితి,పలు అంశాలపై ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీప్రసాద్ సమీక్షా సమావేశం నిర్వహించారు.